ప్రేమస్వరూపుని ప్రేమతోనే చూడాలి

అనాది కాలమునుండి ఈ విడదీయలేని సమస్యను గురించి అనేకమంది మహర్షులు, శాస్త్రజ్ఞులు అనేక విధములైన పరిశోధనలు సలుపుతూ వచ్చారు. కానీ కొంతమంది ఆత్మవిశ్వాసము కలిగినవారు గట్టి దీక్షను బూని ఏ విధంగానైనా దీనిని సాధించాలనే పట్టుదలతో అనేకవిధములుగా కాలమును కాయమును కర్మలనుకూడా అంకితముగావించి పరిశోధనలో ప్రవేశించారు. కొంతమంది పరిశుద్ధ హృదయాలు, పవిత్రాత్మజ్ఞులు అన్నపానాదులు విసర్జించి ఏ విధమైన ఆశలు లేక కేవలం ఒకే దీక్ష దైవాన్వేషణ అనే దానిలో తమ జీవితమును అంకితముగావించి అర్పితం గావించారు. 'శ్రద్ధావాన్ లభతే జ్ఞానం' ఇట్టి పవిత్రమైన కఠినమైన దీక్షను విసర్జించి ప్రపంచములో ప్రవేశించి ఉపదేశం గావించటానికి పూనుకున్నారు. 'ఓ ప్రజలారా! మేము భగవంతుని చూశాము. మేము ఆ ఆనందాన్ని అనుభవించాము. మీరు కూడా చూడండి. మీరుకూడా ఈ ఆనందాన్ని అనుభవించండి. ఈ ఆనందాన్ని తిరిగి పెంచండి. పెంచుకున్న ఆనందాన్ని తిరిగి పదిమందికి పంచండి. ఇదియే మానవునియొక్క కర్తవ్యము. ఇదియే మన జీవితముయొక్క పరమావధి. అది వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ అన్నారు. భగవంతుని ఎక్కడ చూశావు? ఎక్కడో ఏ ప్రదేశంలోనో కాదు. బయట ప్రదేశంలో కాదు. మన దేహమునందే చూశాము. ఈ తమస్సుకు ఆవల దేదీప్యమానమైన తేజస్సుతో ప్రకాశిస్తున్నాడు. ఈ తమస్సును మనం నిర్మూలం గావించినప్పుడు తేజోవంతముగా ప్రకాశిస్తుంది.

మీరు మనస్సునాధారముగా చేసుకొని మనసును అనుసరిస్తారు. కనుక మీకు భగవంతుడు కనుపించటంలేదు.

మనసు నాధారముగ గాను మానవుండు
పశువు కంటెను హీనమై పతనమగును

srisathyasaivachanamrutam

బుద్ధినాధారముగా గొను మానవుండు
పశుపతిగ మారును .....

అన్నారు. కనుక బుద్ధిని విచారణ శక్తిని ఆధారం చేసుకొని, జ్ఞానతత్త్వ స్వరూపుడైన భగవంతుని సందర్శించటానికి ప్రయత్నంచేయాలి. అప్పుడు ఋషులు చెప్పారు. మానవ దేహము సామాన్యమైనదికాదు. భగవంతుని నివాసస్థానము. అతని విలాస కేంద్రము. అతని ఆటస్థలము. ఇట్టి మానవుని హృదయమునందు భగవంతుడు నిత్య ప్రకాశుడై దేదీప్యమానుడై ప్రకాశిస్తాడు. అయితే ఎప్పుడు ఏ రీతిగా మనము ఈ తమస్సును ఛేదించాలి. ఈ తమస్సు పోవాలనుకుంటే సత్యమైన తత్త్వాన్ని మనం ప్రకాశింప జేసుకోవాలి. చీకటి పోవాలంటే దీపం అంటించాలి. అదే రీతిగా మనయందున్న అజ్ఞానం పోవాలంటే జ్ఞానాన్ని ప్రకాశింపచెయ్యాలి. ఏమిటి ఈ జ్ఞానము? ఏ గ్రంథమునుండి మనం దీనిని అందుకుందుకు వీలవుతుంది. జ్ఞానమనేది కేవలం గ్రంథపరిచయంలో లభించేదికాదు. గురువుయొక్క బోధల చేత లభించేది కాదు. ఏ స్కూలులోనో మనం నేర్చుకునేదికాదు. ఈ జ్ఞానం మనది కానేదికాదు. ఏ షాపులోను దొరకదు. ఏ కంపెనీ సప్లై చేయదు. ఏ friends ఇచ్చేది కాదు. అద్వైత దర్శనం జ్ఞానం సర్వులయందు ఉన్న దివ్యశక్తి ఒక్కటేయనే సత్యాన్ని మనం గుర్తించినప్పుడు అదే నిజమైన జ్ఞానము. 'ఏ కోహం బహుశ్యాం' ఒక్క దివ్వతత్త్వమే సర్వత్రా వ్యాపించి ఉన్నది.

మనకు వజ్రాలు చిక్కాలంటే, మాణిక్యాలు లభించాలంటే మానులో దొరకవు. మాణిక్యాలు మట్టిలోనే చిక్కుతాయిగాని మానులో చిక్కవు. కనుక దైవమనేది ఎక్కడో బయటదేశంలో వెతుకుతే మనకు చిక్కదు. నీలోనే ఉంటున్నాడు. 'దేహోదేవాలయ ప్రొక్తోజీవో దేవః స్సనాతనః' దేహమనేది ఒక దేవాలయము. అందులోనే ఆత్మ అనే దేవుడున్నాడు. ఈ దేహమనే దేవాలయము ఒక దగ్గర ప్రతిష్ఠింపబడినది కాదు. Moving temple ఎక్కడ దేహము పోతుందో అక్కడంతా దేవుడున్నాడు. కనుక ఈ దేహమనే దేవాలయం లోపలనే దేవుని చూడటానికి ప్రయత్నించాలి. బహిర్ దృష్టి పశువుయొక్క దృష్టి. అంతరదృష్టి ఏ దివ్యమైనటువంటి దృష్టి. కనుక నీలోపల నీవు చూడడానికి ప్రయత్నించు.

నీవు ఏ విధంగా ప్రయత్నించాలి. ఒక పాత్రలో Oil వుంది. ఆ Oil లో చంద్రునియొక్క

srisathyasaivachanamrutam

ప్రతిబింబము కనిపిస్తోంది. తైలములో కనుపించే చంద్ర ప్రతిబింబము మనం నిర్మూలం గావించాలంటే పాత్రను అగ్నిలో పెట్టి కాలిస్తే ఆ చంద్రబింబము కనుపించకుండా పోదు. విచారణ చేయాలి. ఈ చంద్రునియొక్క ప్రతిబింబానికి మూలకారణము ఏమిటి? పాత్రనా లేక తైలమా? ఈ తైలము ఉండటం చేతనే ప్రతిబింబము కనిపిస్తోంది కాని పాత్ర వలన కాదు. తైలమునకు పాత్ర ఆధారం. ప్రతిబింబమునకు తైలము ఆధారము. కనుక తైలము మనం తీసివేస్తే ప్రతిబింబము నిర్మూలమైపోతుంది. అట్లుకాకుండా పాత్రను అగ్గిలో పెట్టి కాలుస్తూ పోతే ఆ ప్రతి బింబం దగ్ధంకాదు. నేను మానవుడనే భ్రమనే ప్రతిబింబము. జన్మాంతర సంస్కారం ఉన్న ఈ అద్దే మన ఆయువు. దీనినే వాసన అన్నారు. ఈ వాసన అనే మనసునందు ఈ మానవత్వమనే ప్రతిబింబము ఈ మానవత్వముతోనే మనము ప్రకాశింప చేసుకుంటున్నాము. మానవత్వము పోయి దివ్యత్వమైన దైవత్వం రావాలనుకుంటే ఈ వాసనలు మనం నిర్మూలం చేయాలి. మనకు వచ్చే సర్వసంకల్పములు కూడా వాసనలతో కూడినవే.

భ్రమ పోతే బ్రహ్మ

వేదాంతము ఈ వాసనల నిర్మూలన నిమిత్తమై అనేకరకాల బోధనలు చేస్తూ వచ్చింది. ఈ బ్రహ్మతత్వాన్ని సాక్షాత్కరింప చేసుకోవాలంటే అనేక విధములైన మార్గములను బోధించాయి. కానీ నా భావమేమంటే ఒక చిన్న ముక్కలోపలనే బ్రహ్మతత్వాన్ని మనం ముగించాలి. సూక్ష్మంలోనే మోక్షం ఉందంటారు. భ్రమపోతే బ్రహ్మ కనుపిస్తాడు. భ్రమ ఉండినంతవరకు బ్రహ్మ మనకు కనుపించదు. భ్రమ ఏమిటి? Imagination ఈ Imagination ఎక్కడ నుండి వస్తోంది? నిత్య జీవితములో మనమనుభవించే ప్రాకృత కర్మల ద్వారా వస్తున్నాయి. ఈ ప్రాకృతమైన కర్మలు ఎంతవరకు మనని బోధిస్తున్నాయి. నిద్రవచ్చేంతవరకు ఈ ప్రాకృతమైన కర్మలు మనలను బాధిస్తున్నాయి. నిద్రించిన తక్షణమే సంకల్పాలు పోతాయి. మనస్సు పోతుంది. దానితోపాటు ప్రపంచమూ పోతుంది. ఈ ప్రపంచముతోబాటు మన దుఃఖముకూడా పోతుంది. తిరిగి లేచేటప్పటికి సంకల్పాలు వస్తాయి. సంకల్పాలతో బాటు ప్రపంచము వస్తుంది. ఈ ప్రపంచముతోపాటు దుఃఖము వస్తుంది. మనము నిద్రయందు సర్వమును నిర్మూలము గావించుకుంటున్నాము.

srisathyasaivachanamrutam

తిరిగి జాగ్రత్త వచ్చేటప్పటికి అన్నీ మనము మేలుకొలుపుతున్నాము, నిద్రనే ఒక మరణము. జాగ్రత్తనే ఒక జననము. అందువల్లనే పునరపి జననం పునరపి మరణం. మరణం ఒక్కతూరే ఉండాలి జననం ఒక్క తూరే ఉండాలి. నిత్యమూ చచ్చేవానికి ఏడ్చేవాళ్లుకూడా ఉండరు. ఎప్పుడో ఒకతూరి చస్తే అందరూ ఏడుస్తారు. కాని మనమిప్పుడెలా చస్తున్నామంటే దినమునకు 21600 పర్యాయములు చస్తున్నాము. ఎవరేడ్చేవాళ్లు ఉన్నారు? ఎవరాశించే వాళ్ళు ఉన్నారు? ఒక శ్వాసను తీసుకోటం బ్రతకటము, శ్వాసను వదలటం చావటం. ఇది మానవత్వములో గుర్తించవలసిన ప్రధాన సూత్రము. కనుక అన్నీ కూడా మనకు కనుపించేవేగాని తిరిగి కన్పించకుండా చేస్తోంది. కనుక ఇవన్నీ పాంచభౌతికమైన పంచకోశములతో కూడిన ఈ దేహమునందే ఉంటున్నవి. ఈ పంచకోశములను పరిశీలన చేసి ప్రక్కకు నెట్టినప్పుడే ఈ పరబ్రహ్మ తత్త్వము మనకు లభ్యమవుతుంది.

అంతర్‌దృష్టిని అలవరచుకొనండి

దివ్యత్వమును మనం గుర్తించాలనుకున్నప్పుడు కొంతవరకు అంతర్‌దృష్టిని మనం అలవరచుకోవాలి. ప్రాకృతమైన దానిని మనం ఆధారం చేసుకోరాదు. ఈ దేహము అనిత్యము. నీకు ఆనందమునిచ్చే పదార్థములు కూడా అనిత్యమే. అనిత్యమైన పదార్థములు అనిత్యదేహమునకు నిత్యమైన ఆనందమును ఎలా యివ్వగలవు? నిత్యసత్యమైన దైవత్వము మాత్రమే సత్యమైన ఆనందమునందిస్తుంది. కనుకనే ఈ నిత్యసత్యమైన దానిని ఆధారము చేసుకోవాలి. అట్లు చేసుకోవటానికి పూర్తివిశ్వాసము మనలో బలపరచుకోవాలి. ఆ faith అనేదానికి ఏ reason కూడా మనం వెదకటానికి వీలులేదు. కనుక faith beyond reason దీనికి reason వెదికేవాడు కేవలం ఒక blind person లాంటివాడే. నీ తల్లిని నీవు ప్రేమిస్తున్నావు. దానికేమి reason? she is my mother నేను దేవుని ప్రేమిస్తున్నాను. దీనికేమిటి reason? He is my God ఇంతే దీనికి ఈ answer? ఎందుకు దేవుని ప్రేమిస్తున్నావంటే చాలామంది కంగారుపడిపోతుంటారు. ఈ విధమైన confusion ఉండేవాడు doubting Thomas. నిన్నెవరైనా దేవుని గురించి ప్రశ్నించినప్పుడు నీవు ఏ విధమైన confusionకు తావివ్వకూడదు.

srisathyasai vachanamrutam

He is my God ఎక్కడ ఉన్నాడు? వాడు లేదని చెప్తే నీ భావంలో God లేదు. నా భావంలో God ఉన్నాడు. నా భావంలో ఉన్న ను లేదనటానికి నీవెవరు? ఈ విధమైన faith మనం develop చేసుకోవాలి. అప్పుడే మనకు తగిన answer దొరుకుతుంది. దీనిలో ఒక ఉదాహరణ మీరు తీసుకోవచ్చును. ఇక్కడ అనిల్‌కుమార్ ఉన్నాడు. అంటే అనిల్‌కుమార్‌ను చూసిన వారుండాలి. కాబట్టి ఇక్కడ అనిల్‌కుమార్ ఉన్నాడు. అనే వాడు కూడా అనిల్‌కుమార్‌ని చూసిఉండాలి. అనిల్‌కుమార్‌ని చూడకపోతే ఇక్కడ అనిల్‌కుమార్ లేదని ఎలా చెప్పగలడు. అలాగే దేవుడున్నాడనేవాడు, లేడనేవాడు దేవుని చూసి ఉంటేనే దేవుడు లేదని చెప్పగలడు. దేవుణ్ణి చూడకుండా లేదని ఎలా చెప్పగలడు? వాడూ చూశాడు వీడూ చూశాడు. నాస్తికునియందు, ఆస్తికునియందు ఈ విశ్వాసము ఉంది కనుక ఈ విశ్వాసమనేది అందరియందు ఉంది. ప్రాకృతమైన వాతావరణము కొంతవరకు వారిని తప్పు మార్గాన్ని పట్టిస్తుంది.

నాస్తికుడంటే ఎవరు? ఆస్తికుడంటే ఎవరు? నాస్తికుడనేవాడు పూలమొగ్గ. ఆస్తికుడనేవాడు విచ్చినపూవు. మొగ్గలోపల వాసనరాదు. విచ్చిన పూవులోపల వాసన వస్తుంది. ఆ వాసనే భక్తి. ఈ మొగ్గ లోపల కూడా ఉంది గాని వాని అనుభూతికి రాలేదు. కానీ మొగ్గలేకుండా పువ్వు రాలేదు. క్రమక్రమేణా రెండూ ఒకటే అయిపోయింది. మానవత్వము కేవలము తన తత్వాన్ని అర్థం చేసుకోలేని వాడే దైవత్వాన్ని కూడా అర్థంచేసుకోలేడు. తనను తాను అర్థం చేసుకున్నవాడు దైవత్వాన్ని సులభంగా అర్థం చేసుకోగలడు. తానెవరు అనే దానిని కేవలం మానవునిగా భ్రమించటం చేతనే దైవాన్ని కూడను మానవునిగా భ్రమిస్తున్నాడు. నా ఉద్దేశ్యంలో నీవు కూడా దైవమే.

జగమంతా ఒక నాటకరంగం

ఉపాధిని దూరంచేస్తే రెండూ ఒక్కటే. నీవు ఉపాధిలో భ్రమిస్తున్నావు. ఇది స్వామి ఉపాధి రహితంగా ఉంది. ఉండినప్పటికి ఉపాధిని లక్ష్యంగా చేసుకోను. ఒక చిన్న ఉదాహరణ. నీవు ఏ విధంగా విశ్వసించాలంటే నీవు దారిలో వెళుతూఉంటావు. సర్వము భగవంతుని స్వరూపమనే విశ్వాసాన్ని మనము బలపరచుకోవాలి. నీవు పోతుంటే నిన్ను భక్తుడు అని చాలామంది గేలి

srisathyasaivachanamrutam

చేయవచ్చును. లేకుంటే విమర్శించవచ్చును. అపుడు నీవు బాధకు గురికాకూడదు. లేక మనసుకు కష్టం కలగవచ్చు. ఇది భక్తునికి సరియైన లక్షణం కాదు. అప్పుడు ఏమనుకోవాలి. ఇదీ దైవముయొక్క శరీరమే. అదీ దైవముయొక్క శరీరమే. ఈ శరీరాన్ని ఆ దైవమే ఆ శరీరంలోంచి విమర్శిస్తున్నాడు. ఇది వినటానికి తృప్తి. అది అనటానికి తృప్తి. భగవంతుడా! ఈ జగత్తంతా ఒక నాటకరంగము. అందరు actors గా వచ్చారు. కానీ ఈ చేసేటువంటి actors అందరికీ నీవే director. నన్ను ఈ విధంగా ఆడిస్తున్నావు. వానిని ఆ విధముగా ఆడిస్తున్నావు. వాడు పూజించే వ్యక్తిగా చేశావు. నన్ను దూషింపబడే వ్యక్తిగా చేశావు. ఉపాధులు భేదములు దూరంచేసి రెండింటిలో ఏకత్వాన్ని మనం అభివృద్ధిపరచుకోవాలి. ఉపాధిలు భేదంగా కనుపించవచ్చు.

ఒక చిన్న ఉదహరణము. ఒక విత్తనము భూమిలో నాటాము. అది ఒక వారం అయిన తరువాత రెండు ఆకులుగా పెరుగుతూ వచ్చింది. ఒక సంవత్సరమయ్యే టప్పటికి పెద్దదిగా అయిపోయింది. ఇంకా రెండు సంవత్సరములయ్యేటప్పటికి కొమ్మలు రెమ్మలు వేసింది. ఇంకా ఐదు సంవత్సరములయ్యేటప్పటికి పూలుపూస్తూ వచ్చాయి. ఈ పూవు ఒక నెల లోపల కాయగా మారింది. ఈ కాయ తిరిగి నెల లోపల ఫలంగా మారింది. ఇప్పుడు యోచన చేస్తే ఈ ఉపాధులు భేదమే కాని ఇక్కడ ఆకులు, కొమ్మలు, రెమ్మలు, పూవులు, కాయలు ఈ విధంగా కనిపిస్తున్నాయి. కాని విత్తనం ఒక్కటే. ఈ ఉపాధి భేదమే తీసుకుంటే ఈ పండ్లు ఎక్కడనుండి వచ్చాయి. విత్తనం నుండి వచ్చాయి. ఈ ఆకు లెక్కడ నుండి వచ్చాయి? విత్తనం నుండి వచ్చాయి. ఈ రెమ్మలు, కొమ్మలు, ఎక్కడనుండి వచ్చాయి. విత్తనం నుండి వచ్చాయి. ఈ ఫలం ఎక్కడినుండి వచ్చింది? విత్తనం నుండి వచ్చింది. కనుక అన్నింటికి విత్తనమే ఆధారం. అదే బీజం మాం సర్వభూతానాం. ఇదియే భగవద్గీతయొక్క అర్థం. తిరిగి ఈ ఫలం లోపల నాటిన విత్తనమే ఉంది కనుక భగవంతుడే ఈ విశ్వమునకు ఒక విత్తనము. ఈ దేహమనే కొమ్మలు, రెమ్మలు, ఈ కొమ్మలు, రెమ్మలలో వున్న జీవరాసులే ఫలములు. ఈ ఫలములలో ఉన్న విత్తనమే మొదటి ఆత్మ విత్తనం. ఏ విత్తనం నాటితివో ఆ విత్తనం తిరిగి ఈ పండులో ఉంది. కనుక ఆ విత్తనమునకు, ఈ ఫలమునకు సన్నిహిత బాంధవ్యము ఉంటున్నది. ఉపాధి భేదము చేత నీవు విభజనలుగా భావిస్తూ ఉన్నావు. ఉపాధిని వేరుచేసినప్పుడు రెండూ ఒక్కటే.

sri sathyasai vachanamrutam

ఇప్పుడొక చిన్న ఉదాహరణ. వేదాంతములో పంచశిఖలో బ్రహ్మసూత్రమునందు ఒక చిన్న question వుంది. 10 సంవత్సరముల వయస్సప్పుడు ఫలానా వ్యక్తిని నేను కలకత్తా దగ్గర గంగానది ఒడ్డున చూశాను అంటాడు. అదే వ్యక్తిని 15 సంవత్సరముల తరువాత కావేరేనది ఒడ్డున చూశాను. గంగ కావేరి కాదు. ఆనాడు కాదు. ఈనాడు కాదు. ఆ వక్తి స్వరూపం ఈ వ్యక్తి స్వరూపం కాదు. కానీ వాడే వీడు. వీడే వాడు. చూశావా! ఉపాధులేవంటే గంగ, కావేరి. ఇవి వేరువేరుగా కన్పించాయి. ఆ కాలము, ఈ కాలము భిన్నంగా ఉంటాయి. ఈ దేహం ఆ దేహం కాదు. 15 సంవత్సరములైన తరువాత body పెరిగిపోతుంది. కాబట్టి ఆ కాలమును, ఆస్థానమును ఆ కాయమును విసర్జిస్తే వ్యక్తి ఒక్కడే. కనుక ఉపాధి భేదము చేతనే నీవు ఇన్ని విధాలుగా వికారపడుతున్నావు. పుట్టిన తక్షణమే child అన్నావు. 10 సంవత్సరములకు Boy అన్నావు. 30 సంవత్సరములకు Man అన్నావు. 75 సంవత్సరములకు grand father అన్నావు. కాని child, man, grandfather అన్నది ఒకే వ్యక్తి. కాలము మారుతుంది. కాయము మారుతుంది. పరిస్థితులు మార్పు. వ్యక్తిత్వం ఒక్కటే. అదే ఏకోహం బహుశ్యాం. మానవత్వము ఒక్కటిగానే ఉంటుంది. ఏకం సత్ విప్రా బహుధా వదంతి. ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా చెప్పుతూ పోతుంటారు. దేశకాల పరిస్థితుల ప్రభావాన్ని పురస్కరించుకొని ఆ భాషను కూడా ఉపయోగపెడుతూ వచ్చారు. ఈ టంబర్లు లోపల నీరుంది. తెలుగువారంతా నీరు అన్నారు. ఇంగ్లీషువారంతా water అంటారు. తమిళవారంతా తన్ని అంటారు. సంస్కృతమువారు వారి అంటారు. హిందీవాడు పానీ అంటారు. ఇవన్నీ వేరు వేరు పేర్లేగాని పదార్థము ఒక్కటే. కనుకనే ఈ మానసిక సంబంధమైన మాటలతో మనం అనేకరకాలుగా confusion అయిపోతున్నాము. మానవునియొక్క భావములు సంస్కారములను పురస్కరించుకొని వివిధములుగా ఉంటాయి.

ఈ సృష్టికి కారకుడెవరు?

మానవునియొక్క ideas పైన మనం ఆధారపడకూడదు. వస్తువుయొక్క యదార్థం పైన మనం ఆధారపడాలి. ఆ విశ్వాసం మనం బలపరచుకోవాలి. దైవము లేక యేదీ లేదు. ఒక చిన్న ఉదాహరణ. మానవత్వములో ఒక్క భారతదేశములోనే 80 కోట్ల ప్రజలున్నారు.

srisathyasaivachanamrutam

ప్రపంచమంతా చేరితే 580 కోట్లు ఉంటున్నారు. ఇంత మందిలో ఒకరిని ఒకరితో compare చేయటానికి వీలవుతుందా? ఇన్ని కోట్ల మందిలో ఒకరున్నట్లు వేరొకరు ఉన్నారా! ఇంత చిత్ర విచిత్రంగా సృషించాడు. ఇంకొకటి అనేక గ్రహముల గురించి మనం వింటున్నాము. ప్రాచీన కాలము నుండి ఈ planets ఎక్కడ ఎప్పుడు పుట్టాయి? ఎవరు వీటిని సృష్టించారు? అనాది కాలము నుండి ఏ విధమైన మార్పులు లేకుండా నేటివరకు కూడా అవి తమ క్రమాన్ని అనుసరించిపోతున్నాయి.

ఈనాడు సైంటిస్టులు ఇవన్నీ మేము కూడా చేయగలము అని అంటున్నారు. చేయగలరు. చేస్తున్నారు. ఆ చేసిన planets ఎంతవరకు తిరుగుతున్నాయి. కొన్ని వాడున్నంత వరకు కూడా తిరగటం లేదే. His life time అలాపోనీ ఇంకో planet సృష్టించేంత వరకు కూడా అది ఉండటం లేదే. మానవుడు తాను శక్తి మంతుడనని తాను చాటుకుంటున్నాడు. ఈ planets ఇలాపోతుంటే ఈ అనాదికాలం నుండి తిరుగుతున్న planets చేసిన వాడింక ఎంత గొప్ప వాడై ఉండాలి. అంత మాత్రమైన యోచించవచ్చును కదా! మరి నేను చేస్తే నేను గొప్పవాడిగా ఉంటున్నాను. దీనిని చేసినవాడు ఇంకెంత గొప్పవాడుగా ఉండాలి. అనే సూక్ష్మభావాన్ని కూడా విచారం చేయటం లేదు.

కనుక ప్రతి ఒక్కటి మనం విచారణ చేస్తూపోవాలి. మనదేహం లోపల Blood Cells వున్నాయి. నీ వాచీని ఉపయోగపెట్టుకుంటున్నావు. ఈ వాచీ కరక్టుగా నడిచే విధానం తెలిసినవాడే చేశాడు. ఏ జపాన్‌వాడు చేసినా, ఏ స్విస్‌వాడు చేసినా ఈ గడియారము సంగతి పూర్తిగా తెలిసినవాడే చేశాడు. నీవు వాళ్లను చూడలేదు. కానీ చేసినవాడు ఒకడు ఉన్నాడని నీకు తెలుసును. నిజంగా వాడు చేయకపోతే అది automatic గా రావటం లేదే. కనుక నిర్మించినవారు ఒకరున్నారు. వాడెక్కడ ఉన్నాడో ఏమోగాని ఉన్నాడు ఒకడు. అదేరీతిగా తెల్లవారి లేస్తూనే సూర్యోదయము, తిరిగి రాత్రి సూర్యాస్తమయము ఈ విధంగా రాత్రింబవళ్లు ఈ గడియారం ముల్లు తిరుగుతూనే వుంది. ఈ గడియారాన్ని ఎవరు చేశారు? ఈ సూర్యుడు ఈ విధంగా తిరగటాన్ని ఆధారం చేసుకుని కదా ఈ గడియారం నీకు టైమ్ చేప్తోంది.ఇదే కనుక తిరగకుండా పోతే నీ గడియారం పనికిరాదు. కాబట్టి ఈ సృష్టిని చేసిన వాడెవడున్నాడు.

sri sathyasai vachanamrutam

ఇంతమాత్రమైన మానవుని యొక్క తెలివితేటలు ఉపయోగపెట్టుకోకూడదా!

చాలా విపరీతమైన సమస్యలు నిత్యము మనకు కనుపిస్తూన్నే ఉన్నాయి. కానీ ఎన్ని చూచినప్పటికి చూసినప్పుడు మాత్రమే విచిత్రము తర్వాత మరి చిత్రము. మానవుని చంచలత్వానికి ఇది ఒక విధమైన గుర్తు. ఈ చంచలత్వము ఎందుకోసం వస్తున్నాదంటే పూర్వం దీనియందు animal qualities అంతా ఉన్నాయి. ఆశేషం ఇంకా వీనిలో మిగిలిఉంది. ఎవరికి చంచలత్వమెక్కువగా ఉంటుందో వాడు పూర్వము కోతి జన్మ ఎత్తి ఉంటాడు. ఆ కోతి చంచలత్వం దానిలో శేషించి ఉంది. ఒక్కొక్క తూరి మూర్ఖత్వం కూడా ఉంటుంది. ఈ మూర్ఖత్వాన్ని పురస్కరించుకొని పూర్వజన్మలో వీడొక Sheepగా ఉండి ఉన్నాడన్నమాట. దాని అవశేషం వీనిలో ఇంకా మిగిలిఉంది. ఇంకొకడు foolishగా వుంటాడు. పూర్వజన్మలో He buffallowగా ఉంటాడు. దాని foolishness వీనిలో ప్రవేశిస్తోంది. కనుక ఈనాటి మానవునిలో ఉన్న సర్వగుణములు కూడా పూర్వజన్మలో శేషించినటువంటివే. కనుక ఆకారం మానవుడే గాని, ఈ వికారబుద్ధులంతా animal వికారాలు ఈ animal వికారాలు పోవాలనుకున్నప్పుడు మానవత్వాన్ని పెంచుకోవాలి. దైవత్వంలో నీవు ప్రవేశిస్తే ఈ రెండు కూడను పోతాయి.

ప్రేమను పెంచుకొండి

కనుక మనం మనయందే ఉన్న ఈ దివ్యత్వాన్ని జాగ్రదవస్థకు తెచ్చుకోవాలి. నీవు కేవలం అజ్ఞానములో మునుగుతున్నావు. అంధకారంలో నిద్రిస్తున్నావు. లెమ్ము. లెమ్ము ఆత్మను కనుగొమ్ము. ఎక్కడో దూరంగా లేదు దేవుడు నీకు. నీవే అయిఉన్నావు. నీయందే ఉన్నాడు. ఇంత సమీపంలో వున్న వానిని నీవు తెలుసుకో లేకుండా ఎక్కడో దూరదూరంగా నీవు ప్రయాణం చేస్తున్నావు. తల్లికంటె మిగుల దైవంబె దగ్గర. తల్లి, తల్లి అంటావు. తల్లి కంటె చాలా దగ్గర. అలాంటి సమీపంలో ఉన్నవారిని ఎవరూ తెలుసుకోవటం లేదు. ఈ తమస్సు మనసును ఆవరించింది. ఈ తమస్సనే చీకటి వల్ల సమీపములో ఉన్న పదార్థమును కూడా మనం వెదుకుతూ పోతున్నాము. లైటు పోయిందంటే టంబ్లర్ ప్రక్కనే ఉన్నా మనము ఇలా వెదుకుతాము. కానీ దగ్గరనే ఉంది. చాలామంది sportsలో ఇలాంటివి ఉంటాయి. ఒక

sri sathyasai vachanamrutam

పదడుగుల దూరంలో కుండలు పెడతారు. ఈ playersకు కన్నులకు కట్టేస్తారు. అటూ ఇటూ త్రిప్పి చుట్టూ కట్టేస్తారు. వారి చేతికొక కఱ్ఱ ఇస్తారు. ఆ కుండను పోయి కొట్టాలి. అప్పుడు ఏం చేస్తాడు? వాడు ముందు చూశాడు. కానీ కన్నులు కట్టేయటం వలన ఆ కుండ ఇక్కడుంటే వాడు అక్కడకు ప్రయాణమై పోతాడు. మన eye close అయిపోయింది.

Physical eye close అయిపోతేనే ఏమీ కనుపించదే, wisdom eye close అయిపోతే వాడు పూర్తి అంధకారంలో మునిగిపోతాడు. కనుక ప్రేమనేత్రాలు మీరు తెరుచుకోవాలి. ఈ ప్రేమనేత్రం చేత ఎక్కడున్నా మనకు కనిపిస్తుంది. కనుక ప్రేమను ప్రేమచేతనే చూడాలి. చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. ఆ ప్రకాశించే చంద్రుని చూడాలంటే ఒక టార్చిలైటో, హరికెన్‌లైటో, పెట్రామాక్సులైటో తీసుకోనక్కరలేదు. Moon light ఆధారంతోనే Moon light చూడాలి. అదే రీతిగా భగవంతుడు ప్రేమస్వరూపుడు ఆ ప్రేమ స్వరూపుని ప్రేమతోనే చూడాలి. అన్యనేత్రంతో చూడటానికి వీలవదు. కనుక ప్రేమను పెంచుకోండి. అంధకారాన్ని దూరం చేయండి. దివ్యత్వాన్ని ఆనందంగా అనుభవించండి. పవిత్రమైన జీవితము గడపండి.

(తేది. 01-11-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)

sri sathyasai vachanamrutam